

18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్


మంగళవారం 4 మార్చి 2025 పేజీలు 8


ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

# ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లతోకల్సి ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 119 దరఖాస్తులు అందాయని,అట్టి అర్జీలను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కదిరవన్ పలానీ,డా. జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. ఈ. వెంకటాచారి,ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు పవన్‌కుమార్,కోటాజీ, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.జె. వెంకటి,ఎల్.డి.ఎం. సుబ్రమణ్యం,రాజేందర్, శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి డిమాండ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధం

● జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి ● ట్యాంకర్‌ను బుక్ చేసిన వెంటనే డెలివరీకి తగిన చర్యలు

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. మాదాపూర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఆదివారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... వేసవిలో వచ్చే నీటి డిమాండ్ ను ఎదుర్కోవడానికి అధికారులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే డెలివరీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందు కోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అవసరమైతే అదనపు ట్యాంకర్లు, సిబ్బందిని సమకూర్చుకోవాలని చెప్పారు. మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఏమైనా అవసరాలుంటే




ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ట్యాంకర్ డ్రైవర్లతో ఎండీ మాట్లాడారు. మాదాపూర్ లో ఉన్న ట్యాంకర్లలో బుకింగ్స్‌కు లేక కొన్ని ఖాళీగా ఉంటున్నట్లు వారు ఎండీకి తెలిపారు. ట్యాంకర్ బుకింగ్, డెలివరీ లాగ్ బుక్‌ను పరిశీలించారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి?, ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాదాపూర్ ఫిల్లింగ్ స్టేషన్ లో 06 ఫిల్లింగ్ పాయింట్స్, 80 ట్యాంకర్లు ఉండగా.. రోజుకి 600 ట్రిప్పులు డెలివరీ చేస్తున్నారు. 80 శాతం బుకింగ్స్ ను 6-12 గంటల్లో డెలివరీ చేస్తుండగా.. మిగిలిన 20 శాతం 24 గంటల్లో డెలివరీ చేస్తున్నారు.ప్రస్తుతం ఇక్కడ 600 మిగతా 2లో

వినికిడి సమస్యలపై

# అవగాహన పెంచుకోవాలి

ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : నేటి ఆధునిక యుగంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యం వల్ల వినికిడి సమస్య లు పెరుగుతున్నాయని, ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరుగు తుంది అని పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు, సోమవారం నగరంలోని మా ఇ ఎన్ టీ ఆసుపత్రి లో ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథి గా పాల్గొన్నారు, ఈ సందర్భ ంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రులు చిన్నా రుల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉంది అన్నారు, చిన్నత నంలో నే అప్రమత్తం గా ఉంటే భవిష్యత్తులో వినికిడి సమస్యలను అధిగమించవచ్చు అని సూచించారు, ఈ సందర్భంగా మా ఈ ఎన్ టీ ఆసుపత్రి డైరెక్టర్ కె ఆర్ మేఘనాథ్ మాట్లా డుతూ వినికిడి లోపం, వినికిడి సమస్యలపై ప్రజల్లో అవగహన కల్పించడానికి మా ఈ ఎన్ టీ ఆసుపత్రి ప్రతి యేటా ప్రపంచ వినికిడి దినోత్సవన్నీ ఘనంగా నిర్వహిస్తుంది అని తెలిపారు.

అధికారుల అండదండలతో

# యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరోబీ అధికారుల అండదండలతో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పరిస్తితి కంటోన్మెంట్ 5వ వార్డులో నెలకొంది. 5వ వార్డు కాక గూడలో మాజీ ఎమ్మెల్యే సాయన్న కార్యాలయం సమీపంలోని ఈ భవనమే అందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అనుమతులను తుంగలో తొక్కి ఎటువంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మించడమే కాకుండా అదనపు అంతస్తుల కూడా కడుతుండడం గమనార్హం. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇంజనీర్లను, ప్రముఖపత్రికల ప్రతినిధులను సంతోష పెట్టడం జరిగిందని, తనను ఎవరూ ఏమీ చేయలేరని మీ ఇష్టం ఉన్న దగ్గర పిర్యాదు చేసుకోమని సైతం భవన యజమాని బెదిరింపులకు దిగుతున్నారని వారు వాపోతున్నారు. అధికారులకు ప్రభుత్వం జీతం ఇస్తున్నది ఇటువంటి అక్రమ నిర్మాణాలను అరికట్టడం కోసమా లేక అక్రమ నిర్మాణ దారులకు అండగా ఉండడం కోసమా అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న లక్షల జీతాలు సరిపోవడం లేదని ఇటువంటి అమ్యామ్యాలకు అలవాటు పడడం ద్వారా సమాజానికి ఎటువంటి సందేశం ఇస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అనుమతులను అతిక్రమించి చేస్తున్న పనులను అరికట్టడంతో పాటు ఇటువంటి భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకొని కోరుతున్నారు. కంటోన్మెంట్ ప్రభుత్వ రాబడి కుంటూ పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులుపైనే ఉందని వారు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికీ కూడా స్పందించకపోతే కంటోన్మెంట్ సీఈఓ కు పిర్యాదు చేయడంతో పాటు అవసరమైతే పూణే హెడ్ ఆఫీస్ కు కూడా పిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# జిహెచ్ఎంసికి 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్లు

## బాధ్యతగా అంకితభావంతో పని చేయాలన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ను సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. ఈ నియామకాలు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) ద్వారా గ్రూప్ 4 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా జిహెచ్ఎంసి కి కేటాయించిన అభ్యర్థుల్లో రిపోర్ట్ చేసిన 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయాలకు కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సంబంధిత ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంత మందికి జీహెచ్ఎంసీలో ఉద్యోగాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని రిలాక్స్ కావద్దని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా అంకితభావంతో పనిచేసి కార్పొరేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగికి గుర్తింపుతో పాటు మరింత ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా నగరంలో హెల్త్, శానిటేషన్ నిర్వహణ బాగుండాలని, ఆ విషయంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేసిన గౌరవనీయ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, ఏఎంసి జీవన్ కుమార్, ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులతో కలిసి బాబా సహెరీ భోజనం

ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ముస్లీం కుటుంబాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని వారికి మనతో అయినంత వరకు సేవచేయలన్న తలంపుతో రోజా ప్రారంభం నాటి నుండి చివరి రోజు వరకు గత 10 సంత్సరాలుగా ప్రతీ రోజు ముస్లీం సోదరులకు సహరీ భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పేర్కొన్నారు. ఉపవాస దీక్ష రెండవరోజు సందర్భంగా సోమవారం తెల్లవారుజామున ముస్లీం సోదరలతో కలిసి బాబా ఫసియుద్దీన్ సహెరీ భోజనం చేశారు. అనంతరం బాబా మాట్లాడుతూ దశాబ్దకాలంగా నిర్వహిస్తున్న ఈ సహెరీ పుణ్య కార్యక్రమంలో కులమతాలకతీతంగా హిందుముస్లీంలు కలిసి పాల్గొనడం, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం నాకు ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భోజనం స్వీకరించిన వారు కొందరు మాట్లాడుతూ బోరబండ పరిసర బస్తీలలో ఒంటరిగా ఉంటున్న యువకులు, సహెరీ భోజనం సిద్ధం చేసుకొను సౌకర్యం లేని పేద కుటుంబాలకు బాబా అండగా ఉంటు నిత్యం మూడు వందల మందికి భోజనం ఏర్పాటు చేయడం ఎంతో పుణ్య కార్యక్రమం. ఈ మేరకు పెద్ద సంఖ్యలో యువకులకు ఉపవాస దీక్ష



ఆచరణకు మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు కాసుల మహేష్ గౌడ్, షేక్ వలి, కృష్ణ , జీవన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ వార్షికోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మార్చి 8వ తేదీన నిజాంపేట్ సప్తపది గార్డెన్స్ లో ట్రస్ట్ పదవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, 10 రంగాలకు చెందిన మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారం అందిస్తున్నామని ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) తెలియజేశారు. మహిళలను అలరించే ఆటలు, పాటలు, గాలతంబోలా గేమ్ షో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను నిజాంపేట్ మాజీ సర్పంచ్ ఎన్ ఎం సి మాజీ కార్పొరేటర్ కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డిచే ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎం పద్మ, మీరాబాయి, పి శశికళ, సరిత, వీణ , స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్ అందుకున్న కె.పి.విశాల్ గౌడ్‌కు ఘన సన్మానం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : హైదరాబాద్ లో గత15 సంవత్సరాల నుండి పేద ప్రజలకు విశిష్ట సేవలను అందించినందుకు కె.పి.విశాల్ గౌడ్ కి ఇంటర్నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డ్ లండన్ (యూకె)తో పురస్కరిచ్చినందుకు, మహారాష్ట్ర గౌడ కుల సమాజ్ సేవా సంఘ్, విదర్భ గౌడ కుల సమాజ సేవ మండలి వారు సోమవారం నాగపూర్ పట్టణం మహారాష్ట్రలోని 36 జిల్లాల నుంచి విచ్చేసిన సుమారు 2000 మంది గౌడ కులస్తుల సమక్షంలో కె.పి.విశాల్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉంటానన్నారు. గతంలో లాగానే సమాజసేవకు ముందుంటానని తెలిపారు. నిరుపేదలకు కంటి పరీక్షలు, కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలను అందించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు అండగా నిలిచామని, నీటి ఎద్దడితో అలమటిస్తున్న పలు బస్తీలా, కాలనీలా ప్రజలకు నీటి బోర్ లను వేయించి, నీటి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిలివర్



ప్రెసిడెంట్ నారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నిరంజన్ గౌడ్, చీఫ్ సెక్రటరీ మల్లేశం గౌడ్, నాం లివార్ ట్రెజరర్ కృష్ణ గౌడ్, నాగపూర్ గౌడ సంఘ అధ్యక్షులు వినోద్ కోయద్వార్, హెూల్ గిల్ వార్ అడిషనల్ సెక్రెటరీ కైలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రిత బాలలకు భోజన వితరణ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సికిం ద్రాబాద్ ఆశ్రిత హెూమ్ లో ఉంటున్న 50 మంది నిరాశ్రిత బాలలకు భోజన సదుపా యం కల్పించారు. అమెరికాకు చెందిన కే.శ్రీని వాస్ అందచేసిన ఆర్థిక సహాయంతో వారి తండ్రి కె.సుబ్బారావు జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్టు డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్య క్రమ నిర్వహణలో సునీత, వెంకట్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో నీటి డిమాండ్‌ను ఎదుర్కోవడానికి సిద్ధం

**మొదటి పేజి తరువాయి :** ట్రిప్పులు డెలివరీ చేస్తుండగా.. రాబోయే రోజుల్లో 1200 బుకింగ్స్ వచ్చినా డెలివరి చేసే సామర్థ్యం ఉందని జీఎం.. ఎండీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం, డీజీఎం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు. **ఈడీ ఇనిస్పెక్షన్:** జలమండలి ఈడీ మాయంక్ మిట్టల్ ఆదివారం పలు ఫిల్లింగ్ స్టేషన్లను తనిఖీ చేశారు. షాపూర్‌నగర్, మౌలాలి, ఎల్లారెడ్డి గూడ ఫిల్లింగ్ స్టేషన్లకు వెళ్లారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకి ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి? ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు తనిఖీ చేశారు. ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ఇన్ ఛార్జిలతో మాట్లాడి వివరాలు కనుక్కున్నారు. **నీటి సరఫరీలో అంతరాయం:** మసీద్ బండ సెక్షన్ లో టీజీ ఎస్పీడీసీఎల్ శాఖ నిర్వహణ పనులు చేపడుతోంది. దీంతో ఆ సెక్షన్ పరిధిలో ఉన్న ఫిల్లింగ్ స్టేషన్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఫలితంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చెయ్యడం ఆగింది. ఒకే ఫిల్లింగ్ స్టేషన్ తో ( గ్రావిటీ ద్వారా నడిచే) నీటి సరఫరా చేస్తున్నారు.

# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు ఆత్మీయ ఆహ్వానం



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు సోమవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు శుభకార్యాలకు ఆహ్వానిస్తూ ఆత్మీయ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.

# క్రీడలు గొప్ప పాత్ర పోషిస్తాయి



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడంలో మరియు నిర్వహించడంలో క్రీడలు గొప్ప పాత్ర పోషిస్తాయి. శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ క్రిడల పోటీలు నిర్వయించారు జోన్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన విజయాన్ని సాధించింది. మా విద్యార్థులు ప్రదర్శించిన అంకితభావం, కృషి మరియు క్రీడా స్ఫూర్తి నిజంగా ప్రశంసనీయం. వివిధ ఈవెంట్‌లలో వారి అత్యుత్తమ ప్రదర్శనలు మమ్మల్ని ఈ ప్రతిష్టాత్మక విజయానికి నడిపించాయి. శ్రీ చైతన్య టెక్నో స్కూల్స్ హైదర్‌గూడ బ్రాంచ్ పాఠశాలలో 9వ తరగతి బాడ్మింటన్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొహమ్మద్ రెహాన్ మరియు అర్జున్ కు స్కూల్ యాజమాన్యం మెమెంటో మరియు మెడల్స్ అందజేశారు. 7వ తరగతి విద్యార్థి వాలీ బాల్ పోటీలో ద్వితీయ స్థానం లో మొహమ్మద్ రైయాన్ అండ్ టీం కు స్కూల్ యాజమాన్యం మెమెంటో మరియు మెడల్స్ అందజేశారు. ఇది మా బ్రాంచ్‌కు అపారమైన గర్వాన్ని తెచ్చిపెట్టింది. ఈ విజయం మా విద్యార్థుల అవిశ్రాంత కృషికి, మా కోచ్‌ల మార్గదర్శకత్వానికి మరియు మా అధ్యాపకుల మద్దతుకు నిదర్శనం. వారి అద్భుతమైన విజయానికి పాల్గొన్న వారందరికీ అభినందనలు

# నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు కీలకం

## • బాలానగర్ లో సీసీ కెమెరాలతో తగ్గుతున్న నేరాలు • బాలానగర్ ఏసీపీ హనుమంత రావు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలినిలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో కలిసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏసీపీ హనుమంతా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచుకోవాలని సూచించారు. సీసీటీవిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం ఏంతో అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోన్), సందీప్, రవి కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్ చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వాసవి క్లబ్ అన్నదానం

## వాసవి క్లబ్ సేవలు హర్షణీయం : కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ ప్రభుత్వ ఆసుపత్రి పాంగణంలో వాసవి క్లబ్ వనస్థలిపురం అధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై ఆసుపత్రికి వచ్చే రోగులు, పేదలకు అన్నదానం కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకం అన్నారు. వాసవి క్లబ్ వారి సేవా కార్యక్రమాలు హర్షణీయమని, సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని కార్పోరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు మల్లికార్జున్‌రావు, శివ నాగేశ్వర్‌రావు, విట్టా ధూరయ్య, మురళీధర్‌గుప్తా, శ్యామ్‌సుందర్‌రావు, రాములు, శ్రీనివాసులు, సాయిమోహన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE CUM XIV MM, RR DISTRICT AT: HAYATH NAGAR.
O.S. NO. 136 OF 2025
Between:
D. Dhanunjaya& Another. ..Plaintiffs.
AND
The Thahasildhar& All Concerned, ...... Defendants.
To,
All Concerned:
Please take Notice that above named Plaintiffs are filed Suit for Declaration of legal heirs to declare that the Plaintiffs are the only Legal heirs of the deceased D. Jayanthi alias D. Jayamma, died on 31.01.2025, in respect of the estate i.e., All that piece and parcel Open Plot bearing No. 316, admeasuring 400 sq. yards, or 334.44 sqMtrs, in Sy. No. 565, situated at " Ganesh Residential Park-I" in PeddaAmberpet Village, Abdullapurmet Mandal, Ranga Reddy Dist, T.G. having purchased the same through Regd. Sale Deed, Document No. 3153/2004, dated 25.03.2004 from original owner, boundaries, North: Plot No. 315,South: 25' Wide Road, East: Neighbor's land, West: 30' Wide Road, hereinafter called the suit schedule property. The above suit is posted to 24.03.2025 for your appearance. Any persons intend to oppose either in person or through a pleader with your defense if any at 10-30 A.M. on the above said date before the Hon'ble, Court, failing which the Suit will be heard and determined exparty.
(BY ORDER OF THE HON'BLE, COURT)
K. MADHAVA REDDY, ADVOCATE
Plot No. 3, Above Union Bank of India,
B.N. Reddy Nagar, Vanasthalipuram,
Hyderabad-70.
9948334249, 9440434249.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT, AT: HAYATH NAGAR
O.S. No. 116 OF 2025
Between:
Ganeti Mallesh and others ..Plaintiffs
AND
Thasildhar, Abdullapurmet Mandal and another ....Defendants
To,
ALL CONCERNED
It is hereby take notice that the plaintiff's herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Ganeti Chandrakala who was died on 26-10-2022. The said matter is posted to 18-03-2025 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.
SCHEDULE OF PROPERTY
All that piece and parcel of house bearing no.2-3/2, admeasuring 110 Sq. yards or its equivalent to 91-97. Sq. Mtrs and having plinth area of 180 Sft., with A.C.C roof in Gramakantam, situated at Pasmamla Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded follows.NORTH :: Vendors land SOUTH :: House of B. Kumar EAST :: 15 ft wide Road. WEST :: Z.P. School.
( BY ORDER OF THE COURT)
BANDI NARESH, ADVOCATE
Office At: 4-2-86, Old Road,
Hayathnagar, R.R District
Cell No. 9985771982

## మాదాపూర్‌లో నూతన ఆర్యవైశ్య భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



మాదాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అన్ని కుల సంఘాల వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం వారు చిన్న చిన్న సమావేశాలు నిర్వహించుకోడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని, సంఘం సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యాలయం నిర్మించుకోవడం అభినందనీయమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ నాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ బీ- కొక్కల్ల బాల్ రాజు గుప్తా, జనరల్ సెక్రటరీ:- కొండూరు మురళి గుప్తా ,కోశాధికారి:-దొడ్ల సుధాకర్ గుప్తా ,మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు, లింగం గుప్తా,శ్రీనివాస్ గుప్తా, బద్దం భాస్కర్ గుప్తా, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధి చేస్తున్నాం : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. సోమవారం మియాపూర్ డివిజన్ శ్రీల గార్డెన్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు వేస్తున్నామని అన్నారు. డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు .కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్,స్థానిక నాయకులు సంతోష్, నరేష్ నాయక్, కాలనీ వాసులు ఫణి కుమార్, చేతన్ కుమార్, గోపాల్,జశ్వంత్, నాగేశ్వరావు, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
0.S.N0.102 OF 2025
BETWEEN:
GANTALA SUNITHA And others ... PLAINTIFFS
AND
THE TAHSILDAR, Balapur Mandal And others ... DEFENDANTS
To
ALL CONCERNED
PUBLIC NOTICE
The Plaintiffs had filed the above suit for declaration to declare the Plaintiffs are the legal heirs of the deceased Sri Gantala Sari Ram, S/o G.Janu in respect of Plot bering No.120, admeasuring 167 sq.yds or 139.63 sq.mtrs in Survey Nos. 4, 5, 6, 7 & 8, situated at Mallapur Village, Balapur Mandal, Ranga Reddy District and bounded on NORTH: Plot No.119, SOUTH: Plot No. 121, EAST: 30 Feet Wide Road, WEST: Plot No. 79. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 13.03.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
(BY ORDER OF THE COURT)
S.SRINIVAS NAIK, J.CHINNA,
Advocates,
Gurramguda, B.N.Reddy,
Ranga Reddy District

IN THE COURT OF THE HON'BLE PRI, SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT:L.B NAGAR
OS.NO. 147 or 2025
Between:-
Thakur Padmavathi & Others ...Plaintiffs
And
The Tahsildar & Another ..defendant
Hayathnagar Mandal, RR Dist
To,
All concerned
NOTICE
Whereas the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs of Late Thakur Kiran Singh who died on 13-03-2011 in respect of the suit schedule property i.e. All that piece and parcel of House No.6-4-85 on Plot No.7, in Category LIG, in Phase 4 in survey No.201 of the Vanasthalipuram admeasuring 150 Sq.Yds, or equivalent to 125.4 Sq.Mtrs, Plinth area 600 SFT., Situated at Saheb Nagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municiapality.,and bounded by: North: 18 mt. Wide Road, South: Plot No. 2, East: Plot No. 8, West: Plot No. 6 and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may appear before this Hon'ble court on 27-03-2025 at 10.30 AM, either In person or through an advocate duly Instructed by you, with all relevant: documents, falling which the matter will be decided on merits in ex-parte.
//BY ORDER OF THE COURT//
P.GIRIDHAR, N.BALAKRISHNA.
Advocate, # B-436, 1st Floor, Near Red Water Tank, Vanasthalipuram,
Hyderabad Mobile No 7013191874

IN THE COURT OF THE HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S. No. 150 of 2025.
Between:
A.G. Margabandhu and Others. ...Plaintiffs
AND
Mandal Revenue Officer, Amberpet Mandal and Another. ...Defendants
To,
All Concerned. Defendant No. 2
Please take notice that the Plaintiffs herein have instituted a Suit for Declaration to declare them as the legal heirs and successors of their deceased father, A.M. Ganapathi S/o. Late A.G. Margabandu and also in respect of his property. The above case is posted on 07-04-2025 for your appearance in person or through your pleader. If you do not appear before this Hon'ble Court, in person or through your pleader at 10:30 am on 07-04-2025, the matter will be decided as per Law.
// BY ORDER OR THE HON'BLE COURT \\
Mohammed Liagatullah Khan,
Advocate,
# 12-2-800/441/1
Dilshad Nagar, Mehdipatnam
Hyderabad - 500 028. (T.S.)
(0) : 040-24527614 (R) : 040-23512157 Cell : 88 971 47 616

# ఎమ్మెల్సీ కవితను కలిసిన మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కు చెందిన పలువురు నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆమెకు పూలబొకే అందచేసితమ మద్దతు తెలియ జేస్తూ శుభాభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత మోనార్ భాగ్యా నంద్ రావు మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీ లు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, 18 ఏళ్ళు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం పంపిణీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఆయా సమస్యలపై గళం విప్పి పోస్ట్ కార్డులు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కవితక్క నిజంగా అభినందనీ యురాలు అన్నారు. ఇకనైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఈ నెల 8 వ తేదీ అంతర్జాతీ య మహిళ దినోత్సవం సందర్భంగా మహి ళలకు కానుకగా ఆయా పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుం దని ఆయన తెలిపారు. లేని పక్షంలో కవిత క్క నాయకత్వంలో మహిళలు అందరూ మరో పోరాటం చేయాల్సి వస్తోందని ఆయన హెచ్చరించారు. కవితను కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తోట నాగే ష్, ఉష శ్రీ, ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ శైలేంధర్, దినేష్ కుమార్, బాలస్వామి, నవాబ్, రాణిగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

## • జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి వెల్లడి • జిహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 193 అర్జీలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన విన్నపాలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలసత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమస్య పరిష్కారం పిమ్మట అర్జీదారునికి తెలియజేయాలని తెలిపారు. ఒకే సమస్య పై అర్జీదారులు పదే పదే ప్రజావాణికి తిరగకుండా త్వరితగతిన పరిష్కరించాలని, సమస్య పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలు తెలియజేయాలన్నారు.డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదని ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 107 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 62, ట్యాక్స్ విభాగానికి 11, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలకు 7 చొప్పున, ఫైనాన్స్ విభాగానికి 4, యు.సి.డి, ల్యాండ్ అక్విజిషన్ విభాగాలకు రెండు చొప్పున, యు.బి.డి, అడ్మినిస్ట్రేషన్, హెల్త్, ఎలక్ట్రికల్, అడ్వర్టైజ్ మెంట్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి.జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 86 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 32, సికింద్రాబాద్ జోన్ లో 12, శేరిలింగంపల్లి జోన్ లో 19, చార్మినార్ జోన్ లో 9, ఎల్బీనగర్ జోన్ లో 13, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, వేణుగోపాల్, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సుభద్రదేవి, యాదగిరి రావు, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి లు గంగాధర్, ప్రదీప్, వెంకన్న, జోనల్ సిపి లు, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ సి.ఇ.ఓ పనస రెడ్డి, రెవెన్యూ జె.సి మహేష్ కులకర్ణి, వాటర్ వర్క్స్ జి ఎం సాయి రమణ ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అభివృద్ధి నిధులతో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జిల్లాలో ప్రత్యేక అభివృద్ధి నిధులతో నియోజకవర్గాల పరిధిలో చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏస్.డి.ఎఫ్.నిధులతో చేపట్టిన పనుల పురోగతి,పెండింగ్ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో సిడిఎఫ్ పథకంకింద 268 పనులకుగాను 73 పనులు పూర్తి అయ్యావని,మరో 73 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 10పనలు టెండర్ దశలో ఉన్నాయని,48 పనులకు స్థల పరిశీలనచేసి,ప్రతిపాదనలు చేసి సిద్దంగా ఉండాలని,మిగిలిన పనులు ఈనెలఖరు వరకు పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తి అయిన వాటికి సంబంధించిన యూటీలైజేషన్ సర్టిఫికేట్లు అందజేయాలని,నిధులమంజూరులో ఇబ్బంది ఉండదని ఆయన సూచించారు. ఏక్కడైనా స్థలం సమస్య,టెండర్ ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఉంటే నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. డా. సురేందర్,ఈ.ఈ. టి. జిసి.ఆర్.ఐ.సి. గురుప్రసాద్,ఈ.ఈ. బల్దియా సనావుద్దీన్,ఏ.డి. విద్యుత్ శాఖ కె. ప్రార్థన,ఈ.ఈ. ఎస్.పి.డి.సి.ఎల్. ఎం.డి. షఫీమియా,డి.ఈ.లు,ఏ.ఈ.లు,ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్,డైరీని మర్యాద పూర్వకంగా శేరిలింగంపల్లి డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సుధాకర్‌లాల్‌ను సోమవారం కోఠిలోని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు ప్రత్యేకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన సలహాదారులు కలీముద్దీన్,రాష్ట్ర ప్రతినిధులు రామాంజనేయులు, చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా..

## ‘టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్’ ‘టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్’పారంభం

## - అపోలో క్రెడిల్, ఎంఎస్డీ భాగస్వామ్యంతో..



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మహిళల ఆరోగ్యంపై అవగాహనే లక్ష్యంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్ హాస్పిటల్, ఎంఎస్డీ ఫార్మాస్యూటికల్స్ సంయుక్తంగా ‘టుగెదర్ ఫర్ హర్ వెల్ బీయింగ్’ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాయి. భారత్‌లో 2022లో 1.5 లక్షలకు పైగా కొత్త హెచ్పీవీ సంబంధిత క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. సర్వైకల్ క్యాన్సర్ భారతీయ మహిళల్లో రెండో అత్యధిక క్యాన్సర్ కారణంగా నిలిచింది. ఈ అనారోగ్య సమస్యల నేపథ్యంలో బంజారా హిల్స్ లోని తాజ్ డెక్కన్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ మహితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గైనకాలజిస్టును కలవడం, హెచ్పీవీ వ్యాక్సిన్ వంటి టీకాల సమాచారం తెలుసుకోవడం, స్క్రీనింగ్, నిరోధక చర్యలు పాటించడం ద్వారా మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఇది కేవలం చికిత్స కాదని, భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉండేందుకు ముందుగా తీసుకోవాల్సిన చర్యల కూడా అన్నారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్, ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ పద్మిని శిల్ప మాట్లాడుతూ ప్రతి మహిళ తనను తాను రక్షించుకునే శక్తిని కలిగి ఉందన్నారు. ముఖ్యంగా హెచ్పీవీ వ్యాక్సినేషన్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. దీనివల్ల హెచ్పీవీ సంబంధిత వ్యాధులు, గర్భాశయ, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిని నివారించవచ్చున్నారు. గైనకాలజిస్టును ప్రతి ఏడాది కలవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చేయాలన్నారు. లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే చర్యలు తీసుకోవడం ఉత్తమం అన్నారు. ఈ చిన్నపాటి చర్యలు మహిళల ఆరోగ్యాన్ని గొప్పగా రక్షించగలవన్నారు. అందుకే ప్రతి మహిళా ముందడుగు వేయాలన్నారు. ఆరోగ్య భద్రత కోసం, భవిష్యత్తును సంరక్షించుకునేందుకు వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా అపోలో క్రెడిల్ %డ% చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండాపూర్) సీనియర్ కన్సల్టెంట్ ప్రసూతి, గైనకాలజీ, లాప్రోస్కోపీ %డ% రోబోటిక్ సర్జన్ డాక్టర్ జాస్మిన్ రాథ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా సాధారణం అన్నారు. కానీ శరీరంలో మార్పులను గమనించడం, నివారణా చర్యలు తెలుసుకోవడం, ఏటా వైద్య పరీక్షలు చేయించుకోవడం, స్క్రీనింగ్‌లో పాల్గొనడం ద్వారా మన ఆరోగ్యంపై గొప్ప ప్రభావం చూపించగలం అన్నారు. ఈరోజే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమమైన నిర్ణయం అవుతుందన్నారు. గైనకాలజిస్టుల సిఫారసులు.. 12 నుంచి 16 ఏళ్ల మధ్య వయస్సు వచ్చిన అమ్మాయిలు గైనకాలజిస్టును సందర్శించాలి. నెలసరి ప్రారంభం అయినా, కాకపోయినా ప్రతి సంవత్సరం వైద్యుడి వద్ద తనిఖీలు చేయించుకోవడం మంచిది. ప్రతి మహిళా తనకు అవసరమైన టీకాల వివరాలు తెలుసుకోవాలి. తల్లి అయిన వారు తమ పిల్లల టీకా షెడ్యూల్‌ను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. హాని కలిగించే వ్యాధుల బారిన పడక ముందే రక్షణ తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా హెచ్పీవీ వ్యాక్సిన్, ఎంఎంఆర్, హెపటైటిస్ బీ, వరిసెల్లా వంటి టీకాలు తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యల నుంచి రక్షణ పొందవచ్చు. అవసరమైన ఆరోగ్య పరీక్షల గురించి డాక్టర్‌తో మాట్లాడడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందవచ్చు. పాప్ స్మియర్, బ్రెస్ట్ స్క్రీనింగ్ వంటి పద్ధతుల ద్వారా క్యాన్సర్ వంటి వ్యాధులను తొందరగా గుర్తించి నివారించవచ్చు. ఏదైనా అనారోగ్య సంకేతాలు కనిపించిన వెంటనే వైద్య సలహా తీసుకోవడం ద్వారా పెద్ద సమస్యలు రాకుండా నిరోధించవచ్చు. ఆహారం, వ్యాయామం, ఒత్తిడి నియంత్రణ, శరీర బరువు నిర్వహణ చాలా ముఖ్యం. హార్మోన్ల సమతుల్యతకు పోషకాహారం కీలకం. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ డీ, ఓమెగా–3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు గర్భాశయ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. ఆకుకూరలు, గింజలు, గింజల నూనెలు, పాల పదార్థాలు లేకుండా చేసే డైట్స్ హార్మోన్ల సమతుల్యతకు సహాయపడతాయన్నారు. నిరంతర ఒత్తిడి, తగిన నిద్ర లేకపోవడం వల్ల రుతు చక్రం క్రమబద్ధంగా లేకపోవడం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చని, ధ్యానం, యోగా, తగిన నిద్ర వంటి జీవన శైలి మార్పులు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయనీ వారు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా పలు శుభకార్యాలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# కార్మికులకు న్యాయం చేయండి : రాష్ట్ర ఐఎన్టియుసి సభ్యులు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆల్విన్ కంపెనీ హౌసింగ్ సొసైటీ కొరకు 2005లో కార్మికులకు తక్కువ బడిన స్థలాన్ని పేజ్ టు ద్వారా కేటాయించిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన భూమిలో కార్మికులు తమ ఇండ్లను నిర్మాణం చేయుచుండగా రిజిస్ట్రేషన్స్, మున్సిపల్ పర్మిషన్స్ విషయంలో కార్మికులను ఇబ్బంది పెడుతున్న విషయంపై రాష్ట్ర ఐఎన్టియుసి నాయకత్వం సోమవారం సెక్రటేరియట్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి అధికారులతో చర్చించి కార్మికులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ వాడ్యాల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డా. సుధాకర్‌లాల్‌కు పూలబోకే అందజేసి ఘనంగా సత్కరించిన కె.శ్రీనివాసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శెలిలింగంపల్లి డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సుధాకర్‌లాల్‌ను సోమవారం కోఠిలోని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాసులు ప్రత్యేకంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రదాన సలహాదారులు కలీముద్దీన్,రాష్ట్ర ప్రతినిధులు రామాంజనేయులు, చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులు పక్కన పెట్టి ఇష్టానుసారంగా నిర్మాణం

సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ లో ఇష్టానుసారంగా నిర్మానాలు కొనసాగిస్తున్నారు. స్థానిక బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఒకరు ప్రభుత్వ నియమ నిబంధనలను పక్కనపెట్టి ఎవరయితే నిర్మాణాలు కొనసాగిస్తున్నారో వాళ్ళు అండగా ఉంటూ వాళ్ళ దగ్గర ముందే డబ్బులు వసూలు చేసుకుని, అధికారులను సైతం బెదిరిస్తున్నారు. ఎవరన్నా అధికారులు ఫిర్యాదులపై వెళ్తే వాళ్లను అక్కడికి రాకుండా అడ్డుకుంటూ ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరిస్తున్నారు అని ఒక అధికారి చెప్పడం బాధాకరం. అక్రమ నిర్మాణాలను అడ్డం పెట్టుకొని ఆ బీఆర్ఎస్



నాయకుడు అధికారులకు ప్రతి విషయంలో అడ్డుపడుతూ ప్రభుత్వ ఖజానాకు గండికొడు తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆ నాయకుడిపై, నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో అగ్రసెన్ బ్యాంక్ తన 5వ బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించింది - ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



హైదరాబాద్‌లో అగ్రసెన్ బ్యాంక్ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకోవాలని యోచిస్తోంది. హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరోః అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సగర్వంగా హైదరాబాద్ అంతటా నాలుగు కొత్త శాఖల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది, సమాజానికి అసాధారణమైన బ్యాంకింగ్ సేవలను అందించాలనే దాని నిబద్ధతను బలపరుస్తుంది. టి. ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యే, ప్రమోద్ కుమార్ కేడియా, చైర్మన్ - అగ్రసేన్ బ్యాంక్, వేమిరెడ్డి నరసింహా రెడ్డి (డైరెక్టర్ %-% ఎన్ఏఎఫ్సియుబి , ప్రెసిడెంట్ %-% టిఎస్సియుబిఎఫ్ఎల్ , చైర్మన్ %-% రాజధానీ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆఫ్ లీ అండ్ అదర్ బ్యాంక్ ఆఫ్ డైరెక్టర్ ఆదివారం హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లో అగ్రసేన్ బ్యాంక్ 5వ శాఖను ప్రారంభించారు. అత్తాపూర్‌లో అగ్రసేన్ బ్యాంక్ తన 5వ శాఖను ప్రారంభించింది. అగ్రసేన్ బ్యాంక్ త్వరలో హైదరాబాద్‌లో మరో 3 బ్రాంచ్‌లను హిమాయత్‌నగర్, బంజారాహిల్స్, కూకట్‌పల్లిలో అవిష్కరించి హైదరాబాద్‌లో తన ఉనికిని బలోపేతం చేస్తారు.



# హనుమాన్ జిమ్ సెంటర్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ మదర్ డైరీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఫిట్నెస్ ఏరా కేంద్రాన్ని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్, ఎస్సై లింగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఫిట్నెస్ సెంటర్ లోని పరికరాలను అన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరీర సౌష్టవానికి ఆరోగ్యానికి వ్యాయామం చేయడం అందరికీ తప్పనిసరని, ప్రతిరోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని, కాలనీ వాసులకు అందుబాటులో ఉండే విధంగా ఫిట్నెస్ సెంటర్ ఏర్పాటుచేసిన హనుమంత్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిమ్ ట్రేట్కనర్ అండ్ సంస్థ ఓనర్ హనుమంతు నాయుడు కనివేట రవీందర్ శ్రేయోభిలాషులు బీజేపీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను, కడారి యాదగిరి పరంద సాయి ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, నాయకులు లక్ష్మి దాస్, అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసులో డివిజన్ బాలాజీ నగర్ కాలనీ ఫేస్-2 లో నూతన కమిటీ హాల్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం కాలనీ అసలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ దశలవారీగా అభివృద్ధి పనులను మంజూరు చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వన్స్ రోజు డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, జగదీష్ గౌడ్, ఆనంద్ యాదవ్, కేకేఎల్ గౌడ్, అనిల్ కుమార్, వెంకట్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 50ఏళ్లు పూర్తి చేసిన ప్రవీణ్‌కుమార్ పిళ్లైయ్‌కి జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన ఆత్మీయులు-బంధు-మిత్రులు




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః ప్రముఖ సంఘ సేవకుడు,జంతు ప్రేమికుడు త్రిమూర్తి పిళ్లైయ్ కుమారుడు ప్రవీణ్‌కుమార్ పిళ్లైయ్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి రాంకోఠిలోని షాలిమార్ కన్వెన్ష న్‌లో జన్మదినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో అన్ని మతాలకు చెందిన మిత్రులు,ఆటోమొబైల్ రంగం ప్రతినిధులు, మెకానిక్ లు,ఆటో యాజమానులు,బంధు,మిత్రులు విచ్చేసి, మనసారా ప్రవీణ్‌కుమార్ పిళ్లైయ్‌ను ఆశీర్వదించారు. ప్రారంభంలో ప్రవీణ్‌కుమార్ పిళ్లైయ్ తన తల్లిదండ్రుల,కుటుంబ సభ్యులు,బంధువు,మిత్రులతోకల్సి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి, తల్లిదండ్రులకు,సతీమణికి,కుటుంబ సభ్యులకు తినిపించారు. ఈ సందర్భంగా పలువురు ప్రత్యేకంగా ప్రవీణ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించి,కేక్‌లను తీసుకుని,ఆయన చేత కట్ చేయించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం అందరికి విందు భోజనం ఏర్పాటు చేశారు.

# చంపాపేట రెడ్డి కాలనీ ప్రభుత్వ బాలుర దివ్యాంగుల సాధనలో దివ్యాంగుల ఆందోళన

- యేళ్ల తరబడి సమస్యలతో ఉన్న పట్టించుకోని అధికారులు
- మౌలిక సమస్యలు కల్పించాలని అధికారులపై డిమాండ్
- సంఘటన స్థలానికి విచ్చేసిన రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ అధికారులు సంధ్యారాణి .
- పది రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ
- ఆందోళన విరమించిన దివ్యాంగుల విద్యార్థులు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట రెడ్డి కాలనీ ప్రభుత్వ బాలుర దివ్యాంగుల సదనంలో సుదీర్ఘకాలంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి కోసం సోమవారం రోజు దివ్యాంగుల సదనములో సుమారు 200 మంది దివ్యాంగులు ఆందోళనకు దిగారు. సదనంలో ఉన్న దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలతో పాటు, అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు పద్ధతిన తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 2016 చట్టం ప్రకారం రెడ్డి కాలనీలో ఉన్న దివ్యాంగుల సదనాన్ని వికలాంగులకు అణువుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. సదన విద్యార్థులకు రెండు సంవత్సరాలుగా కాస్మోటిక్ చార్జీలు, బెడ్షీట్లు ,నోట్ బుక్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సదనంలో గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం గీజర్లు మంజూరు చేసిన ఇప్పటివరకు సదనములో బిగించలేదని వారు తెలిపారు. సదనానికి పర్మినెంట్ వార్డెన్ తో పాటు సరిపడ వర్కర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. చంపాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి విచ్చేసి విద్యార్థులకు మద్దతుగా నిలిచి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని త్వరత గతిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సామ రమణారెడ్డి విద్యార్థులకు నచ్చజెప్పడంతో దివ్యాంగులు ఆందోళన విరమించారు. అంతకు ముందు రెండు గంట లకు పైగా రంగారెడ్డి జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు సంధ్యారాణి విచ్చేసి దివ్యాంగులకు ఎంత నచ్చజెప్పినా వారు వినలేదు . సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ శైలజ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. మార్చి 20 వరకు సమస్యల పరిష్కరిస్తానని విద్యార్థులకు రాతపూర్వకంగా డీ డబ్ల్యు అధికారిని సంధ్యారాణి పత్రం రాసి ఇవ్వడంతో విద్యార్థులు కొంతవరకు సద్దుమణి గారు. సదనానికి చెందిన సుమారు 200 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.



# ఆహారం విభజిస్తుంది..ఏకం చేస్తుంది

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న న్యూఢిల్లీలోని జేఎన్ యూ ప్రొఫెసర్ మహాలక్ష్మి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆహారం కేవలం జీవనోపాధి కంటే చాలా ఎక్కువ అని, అది మధ్యవర్తిత్వం చేస్తుంది, విభజిస్తుంది, ఏకం చేస్తుంది, సహజీవనాన్ని అనుమతిస్తుందని న్యూఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని చరిత్ర అధ్యయన కేంద్రం ప్రొఫెసర్ ఆర్. మహాలక్ష్మి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఆధ్వర్యంలో 'అన్నం బ్రహ్మోపస్థే' అనే అంశంపై సోమవారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ మహాలక్ష్మి ఉపన్యాసం ఆహారం యొక్క అందమైన చరిత్రను లోతుగా పరిశీలించడమే గాక, అంతరాలు, లింగం, సామాజిక–సాంస్కృతిక గతిశీలతతో సింహావలోకం చేసింది. తమిళం, సంస్కృతం, పాళీ భాషల మూలాల నుంచి సేకరించిన ఆధారాల ద్వారా, ఆహారాన్ని ఎలా సేకరిస్తారు, ఎవరికి అందుబాటులో ఉంటుంది, అది సంస్కృతి, గుర్తింపునకు రూపొందించే లోతైన మార్గాలను పరిశీలించింది. వంటకాలలో ప్రాంతీయ వైవిధ్యాలు, కొనసాగింపు.. రెండింటినీ ప్రతిబింబిస్తాయని,విభిన్నమైన తయారీ, వినియోగం శైలులు కాలక్రమేణా అభివృద్ధి చెందుతాయని ప్రొఫెసర్ మహాలక్ష్మి పేర్కొన్నారు. ఆహార సంప్రదాయాలు స్థిరమైనవి, మారవు అనే భావనకు విరుద్ధంగా, భారత ఉపఖండం లోపల, వెలుపల బాహ్య పరస్పర చర్యల ద్వారా పాక శాస్త్ర పద్ధతులు నిరంతరం ఎలా ప్రభావితమవు తాయో ఆమె వివరించారు.ఆహారం యొక్క లోతైన సంకేత, తాత్విక కోణాలను ప్రొఫెసర్ మహాలక్ష్మి ప్రస్తావిస్తూ, సంక్లిష్టమైన తాత్విక ఆలోచనలకు ఆహారాన్ని ఎలా సారూప్యంగా ఉపయోగించారో వివరించడానికి ఆమె వేదాలు, ఉపనిషత్తులు, నాట్యశాస్త్రం వంటి గ్రంథాలను ప్రస్తావించారు. భరతముని నాట్యశాస్త్రాన్ని ఉటంకిస్తూ, రుచి అనేది కేవలం ఇంద్రియ అనుభవం మాత్రమే కాదు, భావోద్వేగాలు, అర్థాల యొక్క సూక్ష్మమైన పరస్పర చర్య అని ఆమె సూత్రీకరించారు. మానసోల్లాస, యాజ్ఞవల్క్య స్మృతి వంటి గ్రంథాలను ఉటంకిస్తూ, ప్రొఫెసర్ మహాలక్ష్మి పురాతన భారతీయ వంటకాలు, ఆచార ఆహార పద్ధతులపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ మాంసాలతో వండిన బియ్యం, ఆహార తయారీకి లోతైన ఆచార ప్రాముఖ్యత కలిగిన అశ్వమేధ వంటి ఆచారాలను ఆమె వివరించారు. ఆహారం యొక్క అభివృద్ధి చెందుతున్న అవగాహనలను, ముఖ్యంగా ఆధునిక యుగంలో, ఆహారం విరివిగా లభించడం, పెరుగుతున్న అసమానతలు, వినియోగ పద్ధతుల చుట్టూ ఉన్న సంఘర్షణలతో కలిసి ఉంటుందని ప్రొఫెసర్ మహాలక్ష్మి తన ముగింపు వ్యాఖ్యలలో పేర్కొన్నారు. చరిత్రకారులుగా, గతాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమే కాకుండా, వర్తమానం, భవిష్యత్తు గురించిన కథనాలను రూపొందించడానికి కూడా ఆహార చరిత్ర యొక్క విభిన్న కథనాలను ముందుకు తీసుకురావడం అత్యవసరమని ప్రొఫెసర్ మహాలక్ష్మి నొక్కి చెప్పారు.

# విద్యార్థుల డేటా బేస్‌కు అపార్ ఐడీ కీలకం

**- అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి , -అంబేద్కర్ వర్సిటీలో "అపార్ అమలు" అనే అంశంపై రెండు రోజుల సదస్సు ప్రారంభం**



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): విద్యార్థుల డేటా బేస్ నమోదు,విద్యా సంబంధిత విషయాలు ఒకే దగ్గర నమోదు అయి ఉండాలన్నా,దేశ వ్యాప్తంగా ఆ విద్యార్థి అకాడమిక్ సంబంధ విషయాలు అన్నీ ఒకే దగ్గర నమోదు చేయడానికి "ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ఐడీ తప్పని సరి అని డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి వివరించారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ (సి.ఎస్.టి.డీ), తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో "అపార్ అమలు" అనే అంశంపై సోమ, మంగళ వారాల్లో నిర్వహించనున్న వర్క్ షాప్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం %–% 2020 లో భాగంగా యూజీసీ మార్గదర్శకాల ప్రకారం అపార్ ఐడీ లను రూపొందించడంలో జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గుర్తింపు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. 2024 %–% 25 విద్యా సంవత్సరానికి దేశంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ%శ%% 75 శాతం విద్యార్థులకు అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీ క్రియేట్ చేశారని వివరించారు. విద్యార్థులకు అడ్మిషన్ సమయంలోనే అపార్ ఐడీ ఆవశ్యకతను వివరిస్తూ సూచనలు, సలహాలు ఇచ్చామని,విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్, కంప్యూటర్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ రికార్డు స్థాయిలో అపార్ ఐడీ లు నమోదు చేసినట్లు వెల్లడించారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా ప్రయత్నం చేశామని దీంతో ఎక్కువ శాతం విద్యార్థులు అపార్ ఐడీ పొందేలా చేశామని వెల్లడించారు. విద్యార్థి ఒక విద్యా సంస్థ నుంచి ఇంకో విద్యా సంస్థకు మారాలన్నా, ఒక కోర్స్ నుంచి ఇంకో కోర్స్ కు మారాలన్నా చాల సులువుగా మారే అవకాశం ఉందని అలాంటి సమయంలో విద్యార్థి వివరాలను ఒకే దగ్గర చాలా సులభంగా పొందొచ్చని వివరించారు.కార్యక్రమానికి గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.యల్. విజయ క్రిష్ణా రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో సి.ఎస్.టి.డి డైరెక్టర్ డా. పరాంకుశం వెంకటరమణ మాట్లాడుతూ సదస్సు నిర్వహణ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు అపార్ ఐడీ రూపొందించడంతో వారికీ ప్రభుత్వం నుండి స్కాలర్షిప్లను పొందడానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతీ స్కాలర్షిప్ లేదా విద్యా సంబంధిత విషయంలో ఎలాంటి ఆర్థికపరమైన సహాయం పొందాలన్న రానున్న రోజుల్లో విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరి అని వివరించారు.ఈ కార్యక్రమంలో డిజిటల్ ఇండియా కార్పొరేషన్ (న్యూఢిల్లీ) అధికారులు రోహిత్ సింగ్, రోహిత్ కశ్యప్, రవి పాండే తదితరులు పాల్గొని అపార్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమ%శ%%లో తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాల నుంచి ముగ్గురు ప్రతినిధుల చొప్పున, కళాశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగాల నుంచి 60 మంది ప్రతినిధులు హాజరు కాగా వీరికి ఈ సదస్సులో రెండు రోజుల పాటు అపార్ ఐడీ ఎలా రూపొందించాలి, ప్రాముఖ్యత ఏమిటి, సాంకేతిక సమస్యలను ఏ విధంగా అధిరోహించాలి అనే అంశంపై శిక్షణ ఇవ్వనున్నారు.

## దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి-కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడ వార్డ్ కార్యాలయంలో సోమవారం దోమల నివారణ పై ఏంటమలజీ సిబ్బందితో సమావేశం నిర్వహించిన జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు ప్రతి కాలనీ లో డోర్ టు డోర్ వెళ్లి ఆంటీ లార్వా ఆపరేషన్ చేస్తూ ప్రజలకు వాటి పై అవగాహన కల్పించి ప్రతి కాలనీ లలో ఎప్పటికప్పుడు పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా సరూర్ నగర్ చెర్వులో గుర్రపు డెక్క రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఎంతమాలజీ ఏఈ మనమ్మ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ ఎయిర్ పోర్ట్ కు, డా. బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలి.

**డి. బి. పి. జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది. కృష్ణ స్వరూప్ డిమాండ్.**

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : వరంగల్ లో నిర్మాణం కానున్న విమానా శ్రయానికి, రాజ్యాంగ నిర్మాత, మానవ హక్కుల ప్రధాత, ప్రపంచ మేధావి డా. బి ఆర్ అంబేద్కర్ పేరును పెట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను దళిత బహుజన పార్టీ, జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది, వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. ఈ నెల 14 అంబెడ్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వాలు ప్రకటన చేయాలనీ కోరారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో, ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ ఎస్ ప్రభుత్వం సచివాలయంకు అంబేద్కర్ పేరు పెట్టడమే కాకుండా, అక్కడే రాజ్యాంగ నిర్మాత విగ్రహం ఏర్పాటు చేశారని, వడ్లమూరి గుర్తు చేశారు. నేడు జై భీమ్ అంటూ నినాదలను వొంటపట్టించుకుని, కొత్త నాటకాలు ఆడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం. తక్షణమే వరంగల్ ఏయిర్ పోర్ట్ కు రాజ్యాంగ నిర్మాత పేరు పెట్టాలని వడ్లమూరి డిమాండ్ చేశారు. రాజ్యాంగం, బాబా సాహెబ్ పట్ల గౌరవం ఉంటే రెండు ప్రభుత్వాలు అంబేద్కర్ జయంతి రోజు స్పష్టమైన ప్రకటన చేయాలనీ, మరెవరి పేరో విమానా శ్రయానికి పెడితే సూస్తూ ఊరుకోమని కృష్ణ స్వరూప్ హెచ్చరించారు.

## మార్చి 9న జర్నలిస్టుల కుటుంబాలకు రాందేవ్ ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

**- 5 లోపు పేర్లు నమోదు చేసుకోవాలిలి - టియుడబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం రాందేవ్ రావు ఆస్పత్రి ఆధ్వర్యంలో చేయనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 9 న కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అస్పత్రి ప్రాంగణం లో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో వార్త సేకరణల కోసం ఎన్నో ఒత్తిడి లకు గురవుతూ జర్నలిస్టులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే అనారోగ్య సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాందేవ్ రావు ఆస్పత్రి యాజమాన్యం జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించడమే కాకుండా సంబంధిత డాక్టర్లతో పర్యవేక్షణ చేయించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. వైద్య పరీక్షలలో గుండె, కిడ్నీ, లివర్ లకు సంబంధం ఉన్న అన్ని రకాల రక్త పరీక్షలు, ఎముకల కు సంబందించిన పరీక్షలు, షుగర్, క్యాన్సర్ స్క్రినింగ్, మహిళలకు అన్ని రకాల గైనిక్ పరీక్షలు, కండ్లు, దంతాల పరీక్షలతో కలిపి సుమారు రూ. 30 వేల ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వైద్య పరీక్షలు చేసుకోదలచినవారు మార్చి 5వ తేదీ లోపు తమ పేరు, కుటుంబ సభ్యుల వివరాలు , పత్రిక పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన మనవి చేశారు. మర్చి 9 న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి వైద్య పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు అందరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు..,

## భవిష్యత్ ఛాంపియన్లను రూపొందించడానికి ప్రారంభించిన వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ, అత్యాధునిక బ్యాడ్మింటన్ శిక్షణా సౌకర్యాలతో సోమవారం ప్రారంభించారు. ఇది తెలంగాణ క్రీడా అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అకాడమీ ప్రపంచ స్థాయి కోచింగ్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు ఔత్సాహిక బ్యాడ్మింటన్ ఆటగాళ్లకు సానుకూలమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రఖ్యాత బ్యాడ్మింటన్ ఆటగాళ్ళు, కోచ్‌లు మరియు క్రీడా ఔత్సాహికులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్రా సంగీత, అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఏస్. వెంకటేష్, రంగారెడ్డి జిల్లా సెక్రటరీ మొంద్రా కొమురయ్య, అత్తాపూర్ డీఎస్ఈ ప్రిన్సిపాల్ అగస్టిన్ థామస్, బిగ్ ఎఫ్ఎం ఆర్జె క్రిష్, శిరీష పాములా, సరణ్దీప్, బీసీ మంజులా, సత్యవాణి, స్వాతి, కిరణ్ పటేల్, మధురి, మొహమ్మద్ నయీమ్ ముఖ్య అతిథులు హాజరయ్యారు. వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ భవిష్యత్ ఛాంపియన్లను రూపొందించడంలో నిర్మాణాత్మక పాత్ర పోషించనుందన్నారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ.. వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ దూరదృష్టితో భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ లక్ష్యం యువ అథ్లెట్లకు వృత్తిపరమైన శిక్షణ, అగ్రశ్రేణి సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తూ.. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించేల తీర్చిదిద్దడం అని తెలిపారు. తాము ప్రతిభను పెంపొందించడానికి అన్ని స్థాయిల్లో క్రీడను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.ప్రపంచ స్థాయి సౌకర్యాలు, నిపుణుల కోచింగ్ వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అంతర్జాతీయ-ప్రామాణిక కోర్టులు, అధునాతన ఫిట్‌నెస్, ఫిజియోథెరపీ కేంద్రాలు, ఆధునిక శిక్షణా పరికరాలను కలిగి ఉంది. అధిక-నాణ్యత శిక్షణను నిర్ధారించడానికి అకాడమీ అనుభవజ్ఞులైన కోచ్‌లు, మాజీ ప్రొఫెషనల్ ప్లేయర్‌లతో భాగస్వామ్యం కలిగి ఉంది.

## విద్యార్థులకు పాదరక్షలు పంపిణీ చేసిన న్యాయవాది రాయి రంజిత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మల్కాజిగిరి కోర్టు న్యాయవాది రాయిరంజి త ఉచితంగా పాదరక్షల పంపిణీ చేశారు. 137 వినాయక్ నగర్ డివిజన పరిధిలోని వాజ్ పేయినగర్, నేరేడ్మెట్లో కొనసాగుతున్న ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతు న్న చిన్నారులకు పాదరక్షలు లేకపోవటం గమ నించిన న్యాయవాది రాయి రంజిత వెంటనే ప్రధానోపాధ్యాయుడైన రామలింగా రెడ్డిని కలిసి పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులకు ఉచిత పాదరక్షలు పంపిణీ చేస్తానని గతంలో మాట ఇచ్చారు. సోమవా రం పాఠశాల విద్యార్థులకు, ఆమె తన సొంత డబ్బులతో పాదరక్షలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది రాయి రంజిత మాట్లాడుతూ ప్రతిరోజు చిన్నారులు స్కూలు కు వచ్చే సమయంలో రాళ్లు, రప్పలు, ముల్లు లు, మోరి నీళ్లు, ఉమ్ములు, చెత్త చెదారం ఇత రత్రా వాటిపై నుంచి నడుస్తున్న తీరుని చూసి నప్పుడు తనకు బాధ వేసిందని అన్నారు. పాఠశాలకు వెళుతున్న చిన్నారులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో తన సొంత డబ్బుతో పాదరక్షల పంపిణీ చేశానని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామలింగారెడ్డి మాట్లాడు తూ... సుమారు 146 మంది నిరుపేద విద్యార్థులు పాదరక్షలు లేకుండానే రోజు స్కూలుకు వస్తున్నారని తెలుసుకొన్న న్యాయవాది రాయి రంజిత ఇటువంటి మంచి ఆలోచనతో ముందుకు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు, ప్రధానోపాధ్యాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు శంకరయ్య, సుమవేణి, అపర్ణ, బూరు గు కుమారస్వామి గౌడ్, సంతోష్ యాదవ్, మునిపాల అనిల్, వారణాసి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని సమ్మిళితం, ప్రాప్యత యొక్క శక్తివంతమైన సందేశంతో జరుపుకుంటున్న ఆశ్రయ్ అకృతి 2025

హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని కేఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలోని ఫ్యాప్సీ భవనంలో ఆశ్రయ్ అకృతి 2025 ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని జరుపుకుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, వైద్య నిపుణులు, సీసీఆర్ భాగస్వాములు, దాతలు, వాలంటీర్లు, సిబ్బందితో సహా 500 మంది పాల్గొనేవారిని ఒకచోట చేర్చి, వినికిడి ఆరోగ్యం మరియు చేరిక యొక్క ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ (హూ) నిర్దేశించిన "మారుతున్న మనస్తత్వాలు: అందరికీ చెవి, వినికిడి సంరక్షణను వాస్తవంగా మార్చడానికి మిమ్మల్ని మీరు శక్తివంతం చేసుకోండి! అనే థీమ్ లోతుగా ప్రతిధ్వనించింది, ఈ కార్యక్రమం ముందస్తు జోక్యం యొక్క శక్తి, ప్రాప్యత, వినికిడి ఆరోగ్య సంరక్షణ అవగాహన యొక్క అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ జైళ్లు %డ% కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అతిథులు డాక్టర్ సునీత కృష్ణన్, కార్యకర్త మరియు ప్రజ్వల వ్యవస్థాపకురాలు మిస్టర్ ప్రసాద్ అన్నదానం, సీనియర్ డైరెక్టర్ %డ% చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్, వెరిజోన్ ఇండియా మిస్టర్ ప్రసాద్ చెట్లూరి, హెడ్, సిఓఓ , పెర్సిస్టెంట్ సిస్టమ్స్. శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్, రీజినల్ సెంటర్, సికింద్రాబాద్. డి. పి. కె. బాబు, మేనేజింగ్ డైరెక్టర్, ఆశ్రయ్ అకృతి ఈ విశిష్ట




ప్రముఖులు అందరికీ వినికిడి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కుటుంబాలు కోక్లియర్ ఇంప్లాంట్లు, హియరింగ్ ఎయిడ్‌ల యొక్క పరివర్తనాత్మక ప్రభావం గురించి హృదయపూర్వక సాక్ష్యాలను పంచుకున్నందున ఈ కార్యక్రమం ఒక హృదయపూర్వక అనుభవంగా మారింది, ఇది వారి పిల్లలు ధ్వని, విద్య, ప్రకాశవంతమైన భవిష్యత్తును స్వీకరించడానికి వీలు కల్పిస్తుంది.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ముషీరాబాద్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని దాదాపు కోటి 79 లక్షల రూపాయల విలువజేసే 179 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కార్పొరేటర్లు, అధికారులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం పద్మారావు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. పేదలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వర ప్రసాదంగా నిలుస్తుందని అన్నారు. పేద ప్రజల పిల్లల పెళ్ళిళ్ళ ఖర్చు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే గత కేసీఆర్ ప్రభుత్వం అద్భుతమైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. కార్పొ రేటర్ లు కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునిత రమేష్, తాసిల్దార్ ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తో పాటు ప్రభుత్వ పథకాలకు ఎవరూ లంచాలు చెల్లించరాదని, సీతాఫల మండి లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అని విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బీజేవైఎం నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసి హాల్ టికెట్లు ఇవ్వాలని కోరి విద్యార్థులకు హాల్ టికెట్ ఇప్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిందిగా యజమాన్యాలను కోరుతున్నాము అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో ఆడుకోకుండా పరీక్షలు సజావుగా వ్రాసే విధంగా ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకు సహకరించాలని అన్నారు. లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు. ప్రవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలను హెచ్చరిస్తున్నాం అన్నారు. ఏ ఒక్క విద్యార్తికి హాల్ టికెట్ ఇవ్వకుండాయాజమాన్యం ఇబ్బంది పెడితే 8008000724 నెంబర్ ను సంప్రదించండి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్లు సాయి, రామకృష్ణ, ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు పెత్తరి రమేష్, సురేష్, హరిప్రసాద్, హుస్సేన్, చందు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త క్రిప్టో స్ట్రాటజిక్ రిజర్వ్‌తో 'యుఎస్ ప్రపంచానికి క్రిప్టో రాజధానిగా ఉంటుంది' అని ట్రంప్ ప్రకటించారు



డొనాల్డ్ ట్రంప్ ఆదివారం కొత్త యుఎస్ "వ్యూహాత్మక రిజర్వ్" కోసం పరిశీలనలో ఉన్న ఐదు క్రిప్టోకరెన్సీలను పేర్కొన్నారు, దీని వలన వాటి విలువలు ఆకాశాన్ని అంటుతు న్నాయి మరియు ఇటీవలి తిరోగమనాన్ని పాక్షికంగా తిప్పికొట్టాయి. డిజిటల్ ఆస్తులపై తన జనవరి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ కరెన్సీల నిల్వను సృష్టిస్తుందని ట్రంప్ సోషల్ మీడియాలో అన్నారు. అధ్యక్షుడు ట్రంప్ తన 2024 ఎన్నికల బిడ్‌లో క్రిప్టో పరిశ్రమ నుండి మద్దతు పొందారు మరియు వారి విధాన ప్రాధాన్యతలకు మద్దతు ఇవ్వడానికి అతను త్వరగా ముందుకు సాగాడు. యుఎస్‌ను 'క్రిప్టో క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్'గా మార్చడానికి బిట్‌కాయిన్, ఎథెరియం, ఎక్స్ఆర్‌పి, సోలానా మరియు కార్డానోలను యుఎస్ స్ట్రాటజిక్ క్రిప్టో రిజర్వ్‌లో చేర్చాలని తాను కోరుకుంటున్నానని ఆయన అన్నారు. లిజియోటస్ క్రిప్టో ప్లాట్‌ఫామ్ సిఇఒ విక్రమ్ సుబ్బరాజ్‌లి మాట్లాడుతూ, బి"ఈ చొరవ ఇతర దేశాలు ఇలాంటి నిల్వలను అభివృద్ధి చేయడానికి మరియు తద్వారా ప్రపంచ డిమాండ్‌ను పెంచడానికి ప్రేరేపించడానికి సిద్ధంగా ఉంది. పెద్ద సంస్థలు బిట్‌కాయిన్ మరియు ఇతర క్రిప్టో ఆస్తులను తమ బ్యాలెన్స్ షీట్‌లలో చేర్చడానికి ఎక్కువ మొగ్గు చూపుతాయని కూడా అంచనా ఉంది. ఇది క్రిప్టోకు మరింత ప్రధాన స్రవంతి స్వీకరణను తెస్తుంది మరియు పర్యావరణ వ్యవస్థను మరింత స్థిరీకరిస్తుంది. " అమెరికా ప్రభుత్వం క్రిప్టోను ఇంత పెద్ద ఎత్తున స్వీకరించడం మరియు దీర్ఘకాలంలో క్రిప్టోపై మరింత నమ్మకాన్ని తీసుకురావడానికి సిద్ధంగా ఉంది."బిబి"భారతదేశంలో, ఈ ప్రపంచ వేగం రాబోయే 12 నుండి 18 నెలల్లో స్పష్టమైన నియంత్రణ చట్రాల స్థాపనను వేగవంతం చేస్తుంది. ఇది మన దేశీయ క్రిప్టో ల్యాండ్‌స్కేప్‌కు కూడా గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది",బి భారతీయ సందర్భంపై దాని ప్రభావం గురించి సుబ్బరాజ్ జోడించారు.కొత్త క్రిప్టో వ్యూహాత్మక నిల్వను సృష్టించాలని అమెరికా కార్యనిర్వాహక ఉత్తర్వు తర్వాత క్రిప్టోకరెన్సీ మార్కెట్ 9% పెరిగింది. మొత్తం క్రిప్టో మార్కెట్ క్యాప్ ఇప్పుడు 3.1 ట్రిలియన్ డాలర్ల వద్ద ఉంది, బిట్ కాయిన్ దాని 92,000 డాలర్ల మద్దతు స్థాయిని తిరిగి పొందింది

# బోరు నీళ్లలో డ్రైనేజీ నీరు కలుస్తుంది

## చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు వినతి



కొండాపూర్,మేజర్ న్యూస్ : డ్రైనేజీ నీరు ఇళ్లలోని బోర్ నీటితో కలిసి మురికిగా వస్తున్నాయని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ జలమండలి కొండాపూర్ సెక్షన్ జనరల్ మేనేజర్‌కు మార్తాండనగర్‌లోని వినాయక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపూర్ సెక్షన్ పరిధిలో ఉన్న మార్తాండనగర్ కాలనీ వినాయక ఆలయం 40 ఫీట్ల రోడ్డులో ఉన్న రోడ్ నం.5, 6 లలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్‌లోని నీరు భూమిలోకి ఇంకుతుందని అన్నారు. దీనివల్ల ఆ నీరు బోర్‌వెల్స్‌లోకి చేరి బోర్ నుంచి నీరు నల్లగా, మురికిగా, పసుపు రంగులో వస్తూ దుర్వాసన వెదజల్లుతున్నాయని అన్నారు. గత 15 రోజుల నుంచి ఈ రెండు రోడ్లలో ఉన్న ప్రజలు బోర్లను వాడడం మానేసి ప్రభుత్వం అందిస్తున్న నీటిపైనే ఆధార పడుతున్నారని అన్నారు. అవి సరిపోక ట్యాంకర్లను బుక్ చేసి వాడుకోవాల్సి వస్తుందని వాపోయారు. మ్యాన్ హోల్స్‌ను సరిగ్గా నిర్మించక పోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని అన్నారు. కనుక వెంటనే స్పందించి మ్యాన్ హోల్స్‌కు మరమ్మత్తులు చేపట్టాలని, తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షురాలు నాగనబోయిన హైమావతి తదితరులు ఉన్నారు.



# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు కోసం సమగ్ర ఏర్పాట్లు

## ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడి,




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2025 కోసం సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేసిందని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. సోమవారం హైదరాబాద్ లోని తెలంగాణ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు కార్యాలయం నాంపల్లి లో కార్యదర్శి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో,కార్యదర్శి కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ,ఈ పరీక్షలు మార్చి 5నుంచి 25 వరకు జరగనున్నాయి. ఇంటర్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. మొత్తం 9,96,971 విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరుకానున్నారని,పరీక్షల సజావుగా నిర్వహణ కోసం1,532 మంది పరీక్షా సిబ్బంది(చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్) విధుల్లో నియమించబడ్డారు అన్నారు. విద్యార్థులకు అనుకూలంగా రవాణా సౌకర్యాలు, త్రాగునీరు,వైద్య సదుపాయాలు అన్ని పరీక్షాకేంద్రా లలో అందుబాటులో ఉంచబడ్డాయి. విద్యార్థులు ఉదయం 8:45 లోపు తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఆలస్యంగా వచ్చే విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇవ్వబడుతుందన్నారు. విద్యార్థుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు కార్యాలయంలో ప్రత్యేక నియంత్రణ గదిని (కంట్రోల్ రూమ్) ఏర్పాటు చేశారు. ఇది ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు పనిచేస్తుంది. విద్యార్థులు 040-24600110 నంబర్ ద్వారా సంప్రదించవచ్చు. అదనంగా ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ ద్వారా 9240205555 నంబర్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు అని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అవకతవకలు జరుగకుండా ఉండేందుకు సీసీటివి కెమెరాలు అమర్చబడ్డాయి. ఇవి బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియా కమాండ్ కంట్రోల్ సెంటర్లో 33 స్క్రీన్ల ద్వారా పర్యవేక్షించబడతాయి. విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లు, స్మార్ట్వాచ్లు, సాధారణ గడియారాలు వంటి వస్తువులను పరీక్షా హాలు లోకి తీసుకురావడం నిషేధించబడింది. విద్యార్థులు వీటిని పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక గదిలో జమ చేయాలి. పరీక్షా సమయంలో ప్రతి అరగంటకూ గంట మోగించి సమయాన్ని తెలియజేస్తారు. సహాయం అవసరమైన విద్యార్థులకు చీఫ్ సూపరింటెండెంట్ల పర్యవేక్షణలో రాత సహాయులు అందుబాటులో ఉంటారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ,విద్యార్థులు మంచి ప్రణాళికతో చదవాలని, ధైర్యంగా ఉండాలని,ఒత్తిడిని అధిగమించాలి అన్నారు. విద్యార్థులకు స్ట్రెస్ గురికాకుండా, ముందస్తుగానే అన్ని కళాశాల లోన 90 రోజుల సమగ్ర ప్రిపరేషన్ ప్లాన్ చేశామని, విద్యార్థులకు పరీక్ష భయం తగ్గుతుందని కార్యదర్శి తెలిపారు. పరీక్షా పత్రాల మూల్యాంకనాన్ని సజావుగా నిర్వహించేందుకు వరంగల్, మెదక్ సహా 19 మూల్యాంకన కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి అన్నారు. సమావేశంలో ఎగ్జామినేషన్ కంట్రోలర్ జయప్రదా బాయి, జాయింట్ సెక్రటరీస్ మోహన్, భీమ్సింగ్, వసుంధరాదేవి, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు కీలకం

- బాలానగర్ లో సీసీ కెమెరాలతో తగ్గుతున్న నేరాలు
- బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్న బాలానగర్ పోలీసుల పనితీరు భేషుగ్గా ఉందని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రాజు కాలినిలోని ఎలిమ్ ఏం.బి చర్చ్ కమిటీ వారు ఏర్పాటు చేసినా 13 సీసీటీవీ కెమెరాలను సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ రాంనారాయణ్, చర్చ్ కమిటీ సభ్యులతో కలిసి ఏసీపీ హనుమంతా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే విధంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏసీపీ హనుమంతా రావు పేర్కొన్నారు. ఈ సందర్భంలో ప్రతి ఇంటి యజమాని సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా భద్రతను మెరుగుపరచుకోవాలని సూచించారు. సీసీటీవిలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధిస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు స్థానికంగా సంచరిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం ఏంతో అవసరం అన్నారు. కెమెరాలు నేరస్థులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం అని పేర్కొన్నారు. ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 లేదా 9490617444 సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జైపాల్, జ్యోతి బాబు, పరంజ్యోతి (సోన్), సందీప్, రవి కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా తన కార్యాలయంలో టి.జి.ఓ.మహిళా విభాగం అధ్యక్షురాలు ఇంజులరెడ్డి,సనీత జోషి తదితరులతోకల్సి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 6,7,8వ తేదిల్లో క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలను ప్రభుత్వ శారీరక విద్యా కళాశాలలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మహిళా అధికారిణులు తప్పకుండా పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా టి.జి.ఓ. మహిళా విభాగం అధికారిణులకు ప్రత్యేకంగా మహిళా దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు.

# గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న సోషల్ అండ్ హుమన్ రైట్స్ ఆక్టివిస్ట్ దీపక్ శర్మ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో పలు సామాజీక సేవలు అందించినందుకుగాను న్యూఢిల్లీలోని ఐకాన్ పీస్ అవార్డు కౌన్సిల్‌వారు నగరానికి చెందిన సీనియర్ సోషల్ అండ్ హుమన్ రైట్స్ ఆక్టివిస్ట్ దీపక్ శర్మకు గౌరవ డాక్టరేట్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దీపక్ శర్మ మాట్లాడుతూ తాను గత 15 ఏళ్లుగా సామాజీక సేవ లు నిర్వహిస్తున్నట్లు, కరోనా సమయంలోకూడ ప్రజలకు తనవంతు సేవలు అందించడం జరిగిందన్నారు. తాను రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందజేసిన సేవలను గుర్తించి, తనను గౌరవ డాక్టరేట్‌ను అందజేసిందని,అందుకు కౌన్సిల్ ప్రతినిధులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# 'అక్షరయాన్' క్రియాశీలి 'విశ్వైక'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : అక్షరయాన్ క్రి యాశీలి పురస్కారాన్ని రచయిత్రి,కవయిత్రి విశ్వైక అందుకున్నారు. రవీంద్రభారతిలో అక్షరయాన్ సాహితీవేడుకలో ప్రముఖ సినీరచయిత విజయేంద్ర ప్రసాద్ చేతులమీదుగా ఈ అవార్డును విశ్వైక అందుకోవడం విశేషం!రేడియో వ్యాఖ్యాత, సినీగీత రచయిత్రి,కవయిత్రి, వాయిస్ ఆర్టిస్టు, స్టేజీ యాంకర్, ఇంటర్వ్యూలు(ముఖాముఖి), సాహితీకార్యక్రమాల నిర్వాహకురాలిగా విశ్వైక బహుముఖ ప్రజ్ఞ చూపుతున్నారు. 1700మంది రచయిత్రుల సమూహమైన అక్షరయాన్ సాహితీసంస్థ ప్రధానకార్యదర్శిగా విశ్వైక సేవలు అందిస్తున్నారు. 10సంవత్సరాలు రేడియో వ్యాఖ్యాతగా పనిచేసారు. ఉత్తమ రేడియా వ్యాఖ్యాతగా జీవీఆర్ ఫౌండేషన్‌నుండి విశ్వైక అవార్డును అందుకున్నారు. మూడుసినిమాలకు సినీగీతాలను అందివ్వడమేగాక షార్ట్‌ఫిలిమ్స్, ఆల్బమ్స్‌కు గీతాలను అందించారు. ఆదిత్య మ్యూజిక్ సిల్వర్ డిస్క్‌ను మొదటి చిత్రంలోని పాటలకే అందుకోవడం వీరి ప్రతిభకు తార్కాణంగా నిలుస్తుంది. తెలంగాణరాష్ట్ర మహిళా కమిషన్ నుండి ఉత్తమ కవయిత్రి పురస్కారాన్ని విశ్వైక అందుకున్నారు. మనస్వరం యూట్యూబ్‌ఛానల్‌కు యాంకర్‌గా వ్యవహరిస్తున్నరు. త్వరలో రెండు కవితాసంకలనాలను తీసుకురాబోతున్నారు విశ్వైక.బహుముఖ ప్రతిభను కనబరుస్తున్న విశ్వైక సాహితీవిశ్వంలో తనదైన ముద్ర వేస్తూ స్వర్ణ చరిత్రను రాస్తుందని అనడంలో సందేహంలేదు!